శివరాత్రికి ముస్తాబైన శైవ క్షేత్రాలు

పులివెందుల టౌన్/రూరల్ : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీమిట్టమల్లేశ్వర స్వామి, ఉమామహేశ్వరస్వామి(బసవన్నకట్ట), కోటి సమాధి వద్ద ఉన్న శివాలయం, కడపరోడ్డులోని శివాలయాలు ముస్తాబయ్యాయి. రాత్రి జాగరణ చేపట్టనున్నారు. స్థానిక మిట్టమల్లేశ్వరస్వామి ఆలయంలో రాత్రి లింగోద్భవం చేసి విభూధితో అభిషేకిస్తారు. అలాగే మండల పరిధిలోని అన్ని శైవ క్షేత్రాలు ముస్తాబయ్యాయి. కసనంపల్లె గ్రామ సమీపంలోని సిద్ధలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. పంచలింగాల కోన, గుండాలయ కోన, మోట్నూతలపల్లె, స్వయంభు గవికోన మల్లేశ్వరస్వామి ఆలయాలలో అన్ని ఏర్పాట్లు చేశారు. పులివెందుల ఆర్టీసీ డిపో నుంచి క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ రామకృష్ణ తెలిపారు. నేడు శిల్పారామంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని భానుకోట శైవ క్షేత్రం, అవధూత అప్పస్వామి దేవాలయాలతోపాటు వివిధ గ్రామాల్లో ఉన్న శివాలయాలను ముస్తాబు చేశారు. అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ విశ్వనాథరెడ్డి తెలిపారు. గురిజాల కొల్హాపూర్ అమ్మవారికి, అవధూత అప్పస్వామికి ప్రత్యేక పూజలతో పాటు భజన కార్యక్రమం నిర్వహించి ఆయన చిత్రపటానికి గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

లింగాలలో..


ఎర్రగుంట్ల : ముస్తాబు అయిన పెద్దనపాడు శివాలయం

లింగాల : మండలంలోని లింగాల, పార్నపల్లె, వెలిదండ్ల, కర్ణపాపాయపల్లె, అక్కులగారిపల్లె, ఇప్పట్ల, బోనాల, మురారిచింతల, గుణకణపల్లె, ఎగువపల్లె, కోమన్నూతలపల్లె తదితర గ్రామాలోని శివాలయాల్లో ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పూర్తి చేశారు. లింగా వనంబావి శివాలయం వద్ద సానవల చెన్నమ్మ కథ నాటకాన్ని ప్రదర్శించనున్నారు. భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : మండలంలోని బండ్లయ్యగారిపల్లె సమీపంలో ఉన్న వైతరణీ నది వద్దున వెలిసిన శ్రీసిద్దేశ్వరాలయం శివరాత్రి వేడుకలకు ముస్తాబైంది. భక్తుకు అన్నదానం, కోలాటం తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు అల్లపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : నాగిరెడ్డిపల్లి సమీపంలోని బుగ్గ క్షేత్రంలో ఉదయం 4:30 గంటల నుండి స్వామి అమ్మవార్లకు అభిషేకాలు, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు సేద్యపు ఎద్దులచే బండలాగుడు పోటీలు ఉంటాయన్నారు. ఇప్పపెంట గ్రామంలోని శివాలయంలో, చింతకొమ్మదిన్నె, బయనపల్లెలోని దేవాలయంలో ఏర్పాట్లు చేశారు.


కనంపల్లెలోని గవిమల్లేశ్వరస్వామి ఆలయం

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : మండలంలోని కన్యతీర్థం, మైలవరం మండలంలో ఆగస్తీశ్వరకోన, గురప్పని కోన ముస్తాబై భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాడ్లా చేశారు. పట్టణంలోని గ్రంధే సోమేశ్వర, కుండావారి వీధి, కన్నెలూరులలో ఉన్న శివాలయాలలో కల్యాణోత్సవం ఉంటుందన్నారు.


పొలతలలో మల్లేశ్వరస్వామి మూల వీరాట్

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని కడప రోడ్డులోని మహేశ్వరనగర్ కాలనీలో ఉన్న శివాలయంలో ఉత్సవాలు ఏర్పాట్లు చేశారు. పెద్దనపాడులో శివాలయం ముస్తాబైంది. సాయంత్రం ఉత్సవ మూర్తులకు చెక్కబజనలతో కోలాటాలతో ఊరేగింపు ఉంటుందన్నారు.

కొండాపురంలో..

కొండాపురం : మండలంలోని బాలప్పకోన, నీలమల్లేశ్వరకోనల్లోని శివాలయాల్లో కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు మిట్ట భాస్కర్‌రెడ్డి తెలిపారు. అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : మండలంలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. బొందలకుంట, యామవరం, మంగపట్నం, కాండ్లోపల్లె సమీపంలోని కాన, మునయ్యకోన, ముద్దనూరు శివాలయాల్లో ఉత్సవాలు నిర్వహించనున్నారు. బొందలకుంట గ్రామంలో బసవేశ్వరస్వామి ఆలయంలో రథోత్సవం జరుగనునట్లు తెలిపారు. అన్నదాన వితరణ జరగనుంది.



ముస్తాబైన వేంపల్లెలోని గవిమల్లేశ్వరస్వామి ఆలయం


సింహాద్రిపురంలోని భానుకోట శ్రీసోమేశ్వరస్వామి ఆలయం


చక్రాయపేటలో ముస్తాబైన సిద్ధలింగేశ్వరాలయం


చింతకొమ్మదిన్నె : ముస్తాబైన బుగ్గమల్లేశ్వరస్వామి ఆలయం

పొలతలకు తరలివచ్చిన భక్తజనం


ఉత్సవాలకు తరలివచ్చి గుడారాలు వేసుకున్న భక్తులు

పెండ్లిమర్రి : జిల్లాలో ప్రసిద్ధి పొందిన శైవ క్షేత్రాలల్లో పొలతల క్షేత్రం ప్రముఖమైనది. క్షేత్రానికి మంగళవారం జిల్లా నలుమూల నుంచి కాక ఇతర రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ ఈఓ కృష్ణానాయక్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేపట్టారు. ఘూట్ రోడ్డు వద్ద ఒన్‌వే కావడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగు కుండా పోలీసులు ఒక వైపు వాహనాలు పంపిన తర్వాత ఇంకోక వైపు వాహనాలను పంపుతున్నారు. కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్, తహసీల్దార్ అనురాధ, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డిలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు శివపార్వతుల కల్యాణోత్సవం

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పొలతల క్షేత్రంలో బుధవారం ఉదయం 10 గంటలకు ముత్యాల తలంబ్రాలతో శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ క్రిష్ణానాయక్ తెలిపారు. అనంతరం రాత్రి 10గంటలకు రథోత్సవం అక్కదేవతల గుడి వరకు ఉంటుందన్నారు.

దుమ్ముతో అవస్థలు పడ్డ భక్తులు

పొలతల క్షేత్రంకు ఇటీవల దాదాపు రూ.2 కోట్లతోరోడ్డు దెబ్బతిన్న చోటు తారు రోడ్డు వేశారు. కాంట్రాక్టర్ రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్‌కు బదులు మట్టి తోలడంతో మట్టి సరిగా రోలరింగ్ చేయకపోడంతో భారీ వాహనాలు రోడ్డు సైడ్ దిగితే వెనుక వచ్చిన ద్విచక్ర వాహనాలల్లో, ట్రాక్టర్లు, ఆల్వీన్లుల్లో వచ్చే భక్తులు దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

డయాలసిస్ సెంటర్‌కు వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలి

పులివెందుల రూరల్ : పట్టణంలోని పాత ప్రభుత్వాసుపత్రి సమీపంలో ఉన్న డయాలసిస్ సెంటర్‌లో మద్యం బాటిల్ లభ్యమైనట్లు సాక్షి పత్రికలో వార్తా ప్రచురితమైన విషయం విధితమే. స్పందించిన ఆర్డీఓ, రెవెన్యూ అధికారులు డయాలసిస్ సెంటర్‌ను తనిఖీ చేసి మద్యం బాటిళ్లు ఉన్నాయని పరిశీలించి కలెక్టర్‌కు నివేదికలు పంపించారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీఓ చిన్నయ్య డయాలసిస్ సెంటర్ మేనేజర్ మధుసూదన్, సిబ్బందిపై చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేశారు. అలాగే డయాలసిస్ సెంటర్‌కు వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారి కమిషనర్‌కు ఆదేశించారు. అలాగే డయాలసిస్ సెంటర్‌కు తలుపులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

పైపులైన్ పనుల పరిశీలన

లింగాల : వాటర్ గ్రిడ్ కింద ఏర్పాటు చేస్తున్న భారీ తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను మంగళవారం పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య పరిశీలించారు. కర్ణపాపాయపల్లెలో ఇళ్ల మధ్యలో వెళుతున్నందున గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఈశ్వరయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.


కర్ణపాపాయపల్లె గ్రామ ప్రజలతో చర్చిస్తున్న ఆర్డీఓ చిన్నయ్య

శోభాయమానం..



వేముల నుంచి పులివెందుల పట్టణానికి ముఖద్వారం రోడ్డు డివైడర్ల మధ్య మండు టెండల సైతం రంగు రంగుల కాగితపు పువ్వులు విరబూశాయి. ఈ దృశ్యాలు వివిధ ప్రాంతాల నుంచీ నగరానికి వచ్చే ప్రజలకు కనువిందు చేస్తున్నాయి. జిల్లాలో అన్ని ప్రాంతాలలో అభివృద్ధికి సూచిక ఇది అని తెలియజేప్పే చిత్రాలు సాక్షి కెమెరా తీసిన దృశ్యాలు.

– సాక్షి సీనియర్ ఫొటో గ్రాఫర్, కడప.

రైతులు సేంద్రియ పద్ధతులు పాటించండి

కమలాపురం : రైతులు సేంద్రియ పద్ధతులను పాటించి వ్యవసాయం చేయాలని సేంద్రీయ ఉత్పత్తుల ధృవీకరణ రాష్ట్ర అధికారి వెంకట సునీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని కమలాపురం, వల్లూరు, ఎర్రగుంట్ల, వీఎన్‌పల్లె మండలాల్లో ఐఎన్‌డీ–జీఏపీ పద్ధతిలో రైతులు సాగు చేసిన పప్పు శనగ పంటను ఆయన పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు సేంద్రీయ సాగు, ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. అనంతరం కమలాపురం ఏడీఏ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని వ్యవసాయ సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సేంద్రియ పద్ధతిలో పండించిన శనగ పంటకు మార్కెట్ ధర కన్నా 20 శాతం అధిక ధర లభిస్తుందన్నారు. రైతులు సేంద్రీయ సాగులో అధిక శాతం పంటలు సాగు చేసేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఓలు సరస్వతి, సాయిజ్యోతి, శ్యాంబాబు, శ్రీకాంత్‌రెడ్డి, ఏఈఓలు, వీఏఏలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వెంకట సునీల్‌కుమార్‌రెడ్డి

పులివెందుల పర్యటనలో మాజీ సీఎం వైఎస్ జగన్






మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ పులివెందుల పర్యటనలో భాగంగా ఇటీవల వివాహం చేసుకున్న నూతన దంపతులను వారి నివాసాలకు వెళ్ళి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.

ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులు

చింతకొమ్మదిన్నె : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంగన్‌వాడీ వర్కర్లకు జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులు ముగిశాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు వెంకటరామిరెడ్డి, రమాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్ల కోసం 120 రోజుల సర్టిఫికెట్ కోర్సు విజయవంతంగా ముగిసిందన్నారు. 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల లోపు గల పిల్లలకు అయిదు అంశాలలో సమగ్ర అభివృద్ధిని సాధించాల్సిన విషయాన్ని శిక్షణలో తెలియజేశామన్నారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో 100% చేర్పించే ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్లకు షీల్డ్, సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కృష్ణప్రసాద్, రామాంజనేయరెడ్డి, పాలకొండయ్య, అంగన్‌వాడీ సూపర్వైజర్లు, అంగడీ వర్కర్లు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె: స్థానిక సంగమేశ్వర పాఠశాలలో జ్ఞానజ్యోతి కార్యక్రమంపై 6 రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయి. ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు జయలక్ష్మి, లక్ష్మీదేవి మాట్లాడుతూ 125 రోజుల పాటు శిక్షణ నిర్వహించామన్నారు.

లింగాల : మండలంలోని పెద్దకుడాల గ్రామంలో జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులు మంగళవారం ర్వహించారు. ఎంఈఓ రామకృష్ణయ్య హాజరై మాట్లాడుతూ ఈ కార్యక్రమం సమగ్ర అభివృద్ధికి తోడ్పడేలా ఉందని, పిల్లలను శారీరకంగా, మానసికంగా, భాషా పరంగా, మేధోపరంగా పిల్లలను తీర్చిదిద్ది పిల్లల్లో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికి తీసేలా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

ఎర్రగుంట్ల : ఐసీడీఎస్ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఆరోగ్యంతో పాటు విద్యాభివృద్ధి జరగాలని ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖాధికారిణి మీనాక్షి తెలిపారు. మంగళవారం ఎర్రగుంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అంగన్‌వాడీ టీచర్స్ 120 రోజుల జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.


అంగన్‌వాడీ వర్కర్లకు షీల్డ్‌ను అందజేస్తున్న అధికారులు

వాటర్ ప్లాంట్ ప్రారంభం

వేముల : నంద్యాల జిల్లాలోని బెలుం గుహలను చూడటానికి వేల సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. అందులో భాగంగా వేముల మండలం తుమ్మలపల్లె గ్రామ సమీపంలో ఉన్న యూసీఐఎల్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఎస్ఎంఎస్ కంపెనీ బృందం బెలుం గుహలను సందర్శించి సందర్శకుల దాహార్తి కష్టాలను ఎస్ఎంఎస్ కంపెనీ డైరెక్టర్ రామచంద్రరావుకు తెలిపారు. తమ కంపెనీ తరపున సందర్శకుల దాహార్తి తీర్చడానికి కూల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో దాదాపు లక్ష రూపాయల వ్యయంతో అక్కడ కూల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి మంగళవారం ఉదయం ఎస్ఎంఎస్ కంపెనీ సీఈఓ ఖలీల్ సొదాగర్, డీజీఎం సురేష్‌బాబు, ఏపీ టూరిజం బెలుం గుహల మేనేజర్ అమర్నాథ్‌రెడ్డి, వెంకట రెడ్డి, గిరి, నిజాముద్దీన్, శ్రీను చేతుల మీదుగా ప్రారంభించారు.


బెలుం గుహల ప్రాంతంలో కూల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కంపెనీ ప్రతినిధులు

విద్యుత్ సరఫరాకు విరాళం

పులివెందుల టౌన్ : పట్టణంలోని జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల దారిలో నిర్మిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం కొరకు నూతన విద్యుత్ కనెక్షన్ కోసం రూ.35,600 అవసరం ఉన్న విషయం తెలుసుకున్న ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ చందా రమేష్‌రెడ్డి మంగళవారం విరాళం మొత్తాన్ని అందజేసి మాట్లాడారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి సేవలు విస్తృత వ్యాప్తి కొరకు భవనం అవసరం ఎంతైనా ఉందని, ప్రతి ఒక్కరు సేవా దృక్పధంతో నూతన భవన నిర్మాణం పూర్తయ్యేందుకు సహాయ సహకారాలు అందించాలన్నారు.


సమితి అధ్యక్షుడు రాజుకు చెక్కును అందిస్తున్న రమేష్‌రెడ్డి

ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీకి సహకరించండి

జమ్మలమడుగు : పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ చేయడం కోసం ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని దుకాణదారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. మార్చి 1వ వతేదీ నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిశేధిస్తారన్నారు. పట్టణంలోని వ్యాపారస్థులు ప్లాస్టిక్‌ను వాడకూడదన్నారు.


పొలతల మల్లేశ్వరస్వామి అలయం

పెండ్లిమర్రి : జిల్లాలో ప్రసిద్ధి పొందిన శైవ క్షేత్రాల్లో పొలతలక్షేత్రం చాలా ము ఖ్యమైనది. పెండ్లిమర్రి మండలంలోని గంగనపల్లె గ్రామ పంచాయతీలోని శేషాచల పర్వత శ్రేణిలో పొలతల మల్లేశ్వరస్వామి కొలువై ఉన్నాడు. ఈక్షేత్రంలో మ ల్లేశ్వరస్వామితో పాటు పార్వతిదేవి, సుబ్రమణ్యస్వామి, వినాయకుడు, అక్కదేవతలు, పులి బండెన్న, కాశిరెడ్డినాయన స్వాములవారు కొలువై భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్నాడు. ప్రతి యేటా మహాశివరాత్రి పర్వదినం రోజున జిల్లా నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుటున్నారు.


మల్లేశ్వరస్వామి మూల వీరాట్


పార్వతిదేవి అమ్మవారు

స్థల పురాణం

లోకకల్యాణార్థం శివపార్వతులు సంచరిస్తూ పొలతల క్షేత్రానికి వచ్చినప్పుడు అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం, సుగంధ భరితమైన సువాసనలు వెదజల్లాయి. ఈసువాసనను ఆస్వాదించెందుకు పార్వతి, పరమేశ్వరుడు అక్కడ దిగాలనుకొని స్థలాన్ని పరిశీలించారు. ఈస్థలం తమకు అనుకూలంగా ఉందని శివపార్వతులు నిశ్చయించుకున్నారని పురాణ గాధలు చెబుతున్నాయి.

అక్కదేవతల చరిత్ర

ఈప్రాంతంలో భూత, ప్రేత, పిశాచాలు ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తుడేవి. ఈబాధలను భరిచంలేక తమను వాటి బారి నుంచి రక్షించాలని ప్రజలు జనక మహర్శికి విన్నవించారు. ఆయన శివున్ని ప్రార్థించగా ఆయన తన జటాజూటం నుంచి ఏడుగురు అక్కదేవతలను ఉద్భవింపజేశారని పురాణా గాధలు చెబుతున్నాయి.